
# మామునూరు విమానాశ్రయంలో కీలక ఘట్టం

## 253 ఎకరాల భూముల అప్పగింత

**టీ మీడియా, జనవరి 30, వరంగల్:**
పట్టణ శివారు మామునూరులో విమానాశ్రయం నిర్మాణం కోసం చేపడుతున్న చర్యల్లో ఇప్పుడు మరో ముందడుగు పడింది. దాదాపు 20 సంవత్సరాలుగా ఓరుగల్లు ప్రజలను ఊరిస్తూ వచ్చిన అంశానికి ప్రాధాన్యమిచ్చిన సీఎం రేవంత్?రెడ్డి, కేంద్రంతో సంప్రదింపులు జరిపి అనుమతులు సాధించటం తెలిసిందే. అయితే ఈ విమానాశ్రయం ఏర్పాటు చేయాల్సింది కేంద్ర ప్రభుత్వమే అయినప్పటికీ, దానికి అవసరమైన భూమిని సేకరించి అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే ఎయిర్?పోర్ట్? అథారిటీ ఆఫ్? ఇండియా అధికారులు కోరిన మేరకు 253 ఎకరాలను సిద్ధం చేసి అప్పగించే కీలక ఘట్టం గురువారం పూర్తయ్యింది.



**కేవలం 8 నెలల్లోనే పరిహారం చెల్లింపులు**
ఇందులో 220.27 ఎకరాలు పట్టా భూమిని కొనుగోలు చేశారు. ఆ మిగతాది సర్కార్? వద్ద ఉన్నదే ఇచ్చారు. కొనుగోలు చేసిన భూమికి పరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు చెల్లించింది. దీనికి త్వరగా నిధులు విడుదల చేయటం ఒకెత్తయితే, దానికి అధికారులు చొరవ చూపి భూములు ఇవ్వటానికి రైతులను ఒప్పించటంతో తక్కువ సమయంలోనే ప్రక్రియ పూర్తయ్యింది. ఈ భూసేకరణకు రెండేళ్లయినా పడుతుందని అందరూ అనుకోగా, కేవలం 8 నెలల్లోనే పరిహారం చెల్లింపులు కూడా పూర్తి చేసిన అధికారులను రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు.

**ఓరుగల్లు పురోభివృద్ధికి దోహదం**
విమానాశ్రయం ఏర్పాటు అంశం ఒక్కో దశను దాటుతూ పనులు ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికే ఓరుగల్లు రింగు రోడ్డు ప్రాజెక్టుల విషయంలో కదలిక వచ్చింది. ఉత్తర తెలంగాణలో పెద్ద నగరంలో ఉన్న ఈ ప్రాంతంలో విమాన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకొస్తే రవాణా రంగం పురోభివృద్ధిని సాధించటానికి కొంత వరకు దోహదం చేయనుంది. శివారుల్లో భూముల ధరలు పెరగటం, పలు మార్గాల్లో వ్యాపార సంస్థలు విస్తరించటం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. దీంతో వాణిజ్యపరంగా వరంగల్ వృద్ధి చెందుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

**ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్**
వరంగల్? నగరంలో మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్? సిగ్నల్? ఇచ్చిన విషయం తెలిసిందే. శంషాబాద్? విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్? సంస్థతో ఒప్పందం ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్? నాయుడు జీఎంఆర్?తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ఈ విషయం తర్వాత మామునూరుకు జీఎంఆర్? అంగీకారం తెలిపింది. నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్? పోర్ట్ అథారిటీని రామ్మోహన్? నాయుడు ఆదేశించారు.

**253 ఎకరాల భూమిలోనే ఇవన్నీ**
విమానాశ్రయం విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎయిర్?పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్?ను సిద్ధం చేయాలని ఎయిర్?పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. ఈ ఎయిర్?పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ ఒప్పందాన్ని జీఎంఆర్? సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్?పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. దీనికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్?వే విస్తరణ, టెర్మినల్? బిల్డింగ్?, ఎయిర్? ట్రాఫిక్? కంట్రోల్?, నేవిగేషన్? ఇన్?స్ట్రుమెంట్? ఇన్?స్టలేషన్? నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ పేర్కొంది. అయితే నిజాం కాలంలో మామునూరు నుంచి విమానాలు నడిచేవి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ రెక్కలు రానున్నాయి. కేవలం అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్?క్రాఫ్ట్?లు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది.

# 11 నుంచి శాసనసభ సమావేశాలు

- 14న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే యోచన

**టీ మీడియా,జనవరి30, అమరావతీ బ్యూరో :**
రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11 నుంచి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 11న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 14వ తేదీన ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. అలాగే బీఏసీ సమావేశాల్లో పనిదినాలను శాసనసభ, మండలి ఖరారు చేయనుంది. ఇదిలావుంటే 2026-27కు రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు మొదలైంది. అన్ని ప్రభుత్వ శాఖలు జనవరి నెలాఖరులోగా తమ బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్థికశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను సూచించింది. దీంతోపాటు 2025-26 అంచనాల సవరణ ప్రతిపాదనలు కూడా ఇవ్వాలని, అదే సమయంలో ఏ ప్రభుత్వ హెడ్ కింద ఎంతమొత్తం ఆదా అయ్యిందో ముందే గుర్తించాలని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటిదాకా వివిధ ఖాతాల కింద ఎంత ఖర్చు చేశారు? మిగిలిన మూడు నెలల్లో ఎంత ఖర్చుచేసే అవకాశముందో స్పష్టమైన అంచనాలతో సవరణలు ప్రతిపాదించాలని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ ఇప్పటికే ఉత్తర్వులిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యమిస్తోంది. ఇళ్ల నిర్మాణం, రహదారులు, ఇతర రవాణా సౌకర్యాల అభివృద్ధి, రక్షిత నీటికల్పన, విద్య, వైద్యం తదితర అంశాల్లో ప్రమాణాల మెరుగుదల, పారిశ్రామికీకరణ విస్తృతిని దృష్టిలో ఉంచుకొని మూలధన బడ్జెట్ ప్రణాళిక రూపొందించాలి. అలాగే పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం, కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా అమలయ్యే పథకాలు, నాబార్డ్, హడ్కో సాయంతో చేపడుతున్న పనుల గురించి వివరంగా సమర్పించాలి.

# న్యూడ్ కాల్స్‌తో హనీ ట్రాప్

- నెల రోజుల్లోనే 20 మందికి పైగా బాధితులు

**టీ మీడియా, జనవరి 30, హైదరాబాద్ బ్యూరో :**
ఆకట్టుకునే మాటలు తీపి కబుర్లతో వలపు వల విసురుతారు. ఏ మాత్రం స్పందించినా వారి ఉచ్చులో చిక్కినట్టే. మాయమాటలతో హైదరాబాద్? నగరంలో హనీ ట్రాప్ ముఠాలు మోసాలకు పాల్పడుతున్నాయి. సామాన్యులే కాదు విద్యార్థులు, విద్యావంతులు కూడా ఈ ముఠాల మాయాజాలంలో చిక్కుకుని జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. ప్రజలు ఈ తరహా ముఠాల బారిన పడొద్దని వారి నుంచి ఏమైనా బెదిరింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

**అర్థరాత్రి న్యూడ్ కాల్స్**
ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో అందమైన అమ్మాయిల పేరుతో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి హాయ్ అంటూ చాటింగ్ మొదలు పెడతున్నారు. పరిచయం పెంచుకుని మెల్లగా వాట్సాప్ నంబర్లు సేకరిస్తారు. కొన్ని రోజుల తర్వాత ఓ అర్ధరాత్రి సమయంలో వీడియో కాల్ చేస్తారు. అవతలి వ్యక్తి కాల్ ఎత్తగానే నగ్నంగా మారి కొంత సేపు పలకరిస్తారు. ఆ దృశ్యాలను రికార్డ్ చేసి అనంతరం డబ్బులు ఇవ్వకుంటే సోషల్ మీడియాలో అప్?లోడ్? చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న కేసుల్లో చాలా ఫిర్యాదులు వచ్చాయిని పోలీసులు తెలిపారు.బయటకు చెబితే పరువు పోతుందన్న భయంతో : తాజాగా హైదరాబాద్?లోని ఎస్సార్ నగర్?కు చెందిన బాధితుడి విషయంలో ఇలాగే జరిగినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. బాధితులు అశ్లీల వీడియోలు చూశారని మీపై కేసు నమోదైంది అంటూ పోలీసులంటూ ఫోన్ చేస్తారు. నలుగురికి తెలిస్తే పరువు పోతుందన్న భయంతో బాధితులు వారు అడిగినంత డబ్బును ఇచ్చేస్తున్నారు. గడిచిన నెల రోజుల్లోనే నగరంలో దాదాపు 20 మందికి పైగా హనీ ట్రాప్ బాధితులు పోలీసులను ఆశ్రయించారు. అయితే, బయటకు చెబితే పరువు పోతుందని కుమిలిపోతున్న వారు వందల సంఖ్యలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**పోలీసులు డబ్బులు అడగరు**
కేవలం లక్షలే కాకుండా, మానసిక వేదనకు గురై ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్న ఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయి. అర్ధరాత్రి వేళ గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే వీడియో కాల్స్‌ను అస్సలు స్వీకరించవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఒకవేళ పొరపాటున ఎత్తినా, వెంటనే కెమెరాను మూసివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పోలీసులు ఎవరి దగ్గరి నుంచి డబ్బులు డిమాండ్ చేయరని గుర్తించుకోవాలన్నారు. ఒక వేళ డబ్బులు డిమాండ్? చేస్తూ కాల్స్ వస్తే భయపడకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని చెబుతున్నారు. మోసపోయామని తెలిసిన వెంటనే 1930 టోల్? ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేస్తే బాధితుల డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అధికారులు వెల్లడించారు.

**ఫిర్యాదు చేస్తే మరో వ్యక్తిని కాపాడిన వారవుతారు**
బాధితుల వివరాలను తాము అత్యంత గోప్యంగా ఉంచుతామని అదేవిధంగా మీరు ఇచ్చే ఫిర్యాదుతో మరో వ్యక్తి మోసపోకుండా కాపాడుతారని హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు వెల్లడించారు. టెక్నాలజీ ఎంత పెరుగుతుందో, నేరగాళ్లు కూడా అంతే వేగంగా కొత్త పుంతలు తొక్కుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో స్నేహం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండటమే మనకు శ్రీరామరక్షని పోలీసులు వెల్లడిస్తున్నారు.





## తుంబురేశ్వ స్వామికి బండ్ల బోనాలు


**టీ మీడియా ,జనవరి 30, టేక్మాల్ ప్రతినిధి:**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలం పరదిలోని వేల్పుగొండ గ్రామం లోని కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి శ్రీ తుంబురీశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా 30వ తేదీన శుక్రవారం మాఘ శుద్ధ ద్వాదశి రోజున ఉదయం దేవతామూర్తులకు రుద్రా అభిషేకం, వ్యూహ వచనము కలశ స్థాపన శకట ఉత్సవం సాయంత్రం బండ్లు ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. నిత్య అన్నదానం బజన సంకీర్తలతో ఆలయం భక్తులకు కనువిందు చేస్తున్నాయన్ని, ఆలయ పూజారి శ్రీ రవి కోటి వైద్య రామ శర్మ,అన్నారు. ఈ ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ నిరుడి దాస్, ఉపసర్పంచ్ ఎంపీ సుధాకర్, గ్రామ పాలకవర్గం సభ్యులు,గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్లు

**టీ మీడియా, జనవరి 30, ఆత్మకూరు:**
ఆత్మకూరు అమరచింత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగింది. మూడు రోజు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు , మొట్టమొదటిసారిగా జనసేన ఈఎంఐఎం అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తమ నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు కేవలం నాలుగు నామినేషన్లు మాత్రమే నమోదు కాగా, రెండో రోజు 33 నామినేషన్లుతో కలిపి మొత్తం 105 నామినేషన్లు ఆత్మకూరులో నమోదు అయ్యాయి. అమరచింత మండలంలో 97 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈ సందర్భంగా అభ్యర్థుల మద్దతుదారులతో మున్సిపల్ కార్యాలయం కిటకిటలాడింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం రానున్న రోజుల్లో నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ జరుగనుందని మున్సిపల్ ఎన్నికల అధికారులు, కమిషనర్ తెలిపారు.

## యూరియా బుకింగ్ పై ప్రత్యేక ట్రైనింగ్

**టీ మీడియా ,జనవరి 30, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం జూరాల గ్రామ రైతువేదిక నందు ఆత్మకూర్, అమరచింత రెండు మండలాల పరిధిలో ఉన్న డీలర్ల అందరికీ యూరియా బుకింగ్ యాప్ మీద ప్రత్యేక ట్రైనింగ్, సూచనలు ఇవ్వడం జరిగింది. క్షేత్రస్థాయిలో రైతులు యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకునే విధంగా,బుక్ చేసుకున్న యూరియాను షాపులలో నేరుగా తీసుకునే విధంగా డీలర్లకు అవగాహన కల్పించరు. ఈ యాప్ లో రైతులు సాగుచేసిన పంటల అవసరాలకు అనుగుణంగా వారికి అవసరం ఉన్న యూరియాను నేరుగా మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకుని షాపులో తీసుకునే వెసులుబాటు ఈ యాప్ ద్వారా రైతుకు కల్పించడం జరిగింది. మరియు మండలంలో ఏ షాపులో ఎక్కడ యూరియా ఉందో డైరెక్ట్ గా రైతు మొబైల్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.ఈ కార్యక్రమంలో డీలర్లు మరియు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని ఝాన్సీ, మండల వ్యవసాయ అధికారి అరవింద్ పాల్గొన్నారు.





## మహాత్మా గాంధీ వర్ధంతి

**టీ మీడియా, జనవరి 30, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ లో పూజ్యశ్రీ మహాత్మగాంధీ వర్దంతి సందర్భంగా ఉదయం 9 శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం నుండి గాంధీజీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి పూలమాల సమర్పించి నివాళులు అర్పించి న ఆర్యవైశ్య సంఘం నాయకులు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు వాసవి క్లబ్, వనిత క్వీన్ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరికీ అన్యాయం జరగనివ్వం

- యూజీసీ నిబంధనల పై బీజేపీ

**టీ మీడియా ,జనవరి 30,ఢిల్లీ బ్యూరో :**
యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇటీవల తీసుకువచ్చిన 'ఈక్విటీ రెగ్యులేషన్స్' వ్యవహారంపై అధికార భారతీయ జనతా పార్టీ ఎట్టకేలకు స్పందించింది. విద్యాసంస్థల్లో కుల వివక్షను అరికట్టే పేరుతో తెచ్చిన ఈ నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే విధించిన నేపథ్యంలో, బీజేపీ ఆచితూచి వ్యవహరించింది. ఈ అంశం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున దీనిపై లోతైన వ్యాఖ్యలు చేయడానికి ఆ పార్టీ నిరాకరించింది. అయితే, తమ ప్రభుత్వం 'అందరికీ న్యాయం' అనే మౌలిక సూత్రానికి కట్టుబడి ఉందని, ఎవరికీ అన్యాయం జరగనివ్వమని బీజేపీ స్పష్టం చేసింది. శుక్రవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు, జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఎవరికీ అన్యాయం జరగకూడదు**
యూజీసీ నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయంపై విలేకరులు ఆయన్ను ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ, "ఈ వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణలో ఉంది. గౌరవ న్యాయస్థానం దీనిపై స్టే ఆర్డర్ కూడా జారీ చేసింది. కాబట్టి ఈ సమయంలో దీనిపై వ్యాఖ్యానించడం సరైన పద్ధతి కాదు" అని పేర్కొన్నారు. అయితే, పార్టీ పరంగా ఒక విషయం స్పష్టంగా చెబుతున్నామని అన్నారు. "మేము ఎవరికీ అన్యాయం జరగనివ్వం. మా ప్రభుత్వం అందరికీ న్యాయం చేయడానికే కట్టుబడి ఉంది" అని ఆయన చెప్పారు.



**సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు**
గురువారం నాడు సుప్రీంకోర్టు ఈ కేసు విచారణ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. క్యాంపస్‌లలో కుల ఆధారిత వివక్షను నిరోధించేందుకు యూజీసీ రూపొందించిన ఈక్విటీ నిబంధనల అమలును కోర్టు నిలిపివేసింది. ఈ నిబంధనలు ప్రాథమికంగా చూస్తే చాలా అస్పష్టంగా ఉన్నాయని కోర్టు అభిప్రాయపడింది. ఇవి చాలా తీవ్రమైన, విస్తృతమైన పర్యవసానాలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. వీటివల్ల సమాజం విడిపోయే ప్రమాదం ఉందని, దీని ప్రభావం చాలా ప్రమాదకరంగా ఉంటుందని హెచ్చరించింది.

**దుర్వినియోగం జరిగే ఛాన్స్**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ యూజీసీ నిబంధనలలోని లోపాలను ఎత్తిచూపింది. "ఈ నిబంధనలలో కొన్ని సందిగ్ధతలు ఉన్నాయి. స్పష్టత లేకపోవడం వల్ల వీటిని దుర్వినియోగం చేసే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇది విద్యా వాతావరణాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లు చట్టపరంగా అనేక ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని కోర్టు పేర్కొంది. విచారణలో భాగంగా పరిగణనలోకి తీసుకోవడానికి కోర్టు నాలుగు ప్రధాన ప్రశ్నలను రూపొందించింది. వీటిపై లోతైన విచారణ జరగాల్సి ఉందని అభిప్రాయపడింది.



## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**టీ మీడియా, జనవరి 30, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూర్ అమరచింత మున్సిపల్ కార్యాలయాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశాలుస్వీకరించిన నామినేషన్లను వెంటనేవెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ చికెనే శశిధర్ తో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు విరాళం

**టి మీడియా,జనవరి 30,ఎండపల్లి:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతే లక్ష్యంగా కొత్తపేట ఉపసర్పంచ్సిం హారాజు లలక్ష్మీ కాంతంతన ఔదార్యాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల నేసంకల్పంతో, కొత్తపేట గ్రామంలోని స్థానికప్రభుత్వ ఉన్నతపాఠ శాలకు ఆయన సొంతఖర్చుల తోసీసీ కెమెరా లనువిరాళ ంగాఅందజే శారు. భ ద్రతకుపాఠ శాలప్రాంగణంలోని రంతరనిఘాఉంచడం ద్వారాఅవాంఛనీయ సంఘటనలు జరగక ుండాఅరికట్టవచ్చని, విద్యార్థులక్రమశిక్షణనుప ర్యవేక్షించవచ్చని ఈ సందర్భంగా లక్ష్మీకాంతం ే ఎర్కొన్నారు. పాఠశాలఅభి వృద్ధిపట్ల ఆయనకు ఉన్న శ్రద్ధను చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్‌తో పాటు తన తోటి మిత్రులు ఎస్ ఎస్ సి2007-08 బ్యాచ్మిత్రబృందం పాల్గొన్నారు.



## నాంపల్లి అగ్ని ప్రమాదం..

- కన్నీరు పెట్టిస్తున్న యువకుడి చివరి కాల్

**టీ మీడియా ,జనవరి 30, హైదరాబాద్ :**
నాంపల్లిలో ఉన్న బచ్చాస్ ఫర్నిచర్ దుకాణంలో ఇటీవల చోటుచేసుకున్న భారీ అగ్ని ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ దుకాణంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న యాదయ్య, లక్ష్మి దంపతుల కుమారులు అఖిల్, ప్రణీత్ మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. వారిని కాపాడేందుకు ప్రాణాలకు తెగించి లోపలికి వెళ్ళిన సేల్స్‌మ్యాన్ మహ్మద్ ఇంతియాజ్, ఆటో డ్రైవర్ సయ్యద్ హబీబ్, మరో మహిళ బేబీ సైతం మృత్యువాత పడ్డారు. వాస్తవానికి ఆ ఫర్నిచర్ దుకాణంలోని సెల్లార్ ఒక మృత్యు కుహరాన్ని తలపించింది. అయితే.. తాజాగా ఇంతియాజ్‌కి సంబంధించిన లాస్ట్ కాల్ రికార్డు బయటకు వచ్చింది. చనిపోయే కొద్దిక్షణాల ముందు సేల్స్‌మ్యాన్ ఇంతియాజ్ మాట్లాడిన కాల్ రికార్డింగ్ వైరల్‌గా మారింది. ఫైర్ నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పాడింది అన్న.. ఎగ్జిట్ రూట్‌లు అన్నీ మూసుకుపోయాయి.. నాతో పాటు పిల్లలు కూడా ఉన్నారు.. బయటకు రాలేకపోతున్నాం.. అన్న కాపాడండి.. అసలేం కనిపించడం లేదు.." అని ఆర్తనాదాలు చేశాడు. యువకుడి చివరి కాల్ రికార్డింగ్ కన్నీరు పెట్టిస్తోంది.



## మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**టీ మీడియా ,జనవరి 30, హైదరాబాద్:**
తెలంగాణలోని వరంగల్ జిల్లాలో మహిళా పోలీసు కానిస్టేబుల్( తన బంధువుతో సహా ఇద్దరి వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుంది. వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, సీతయ్య తండాకు చెందిన కానిస్టేబుల్ అనిత కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తోంది. పోలీసుల ప్రకారం, నిందితులలో ఒకరైన రాజేందర్, అనితకు దూరపు బంధువు, మహబూబాబాద్ వాసి. గత నాలుగు సంవత్సరాలుగా రాజేందర్ అనితను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నాడు. అయితే, ఆ కానిస్టేబుల్ తల్లిదండ్రులు ఈ పెళ్లి జరగదని స్పష్టం చేశారు.వారి నిరాకరణ ఉన్నప్పటికీ, రాజేందర్ వీడియో కాల్స్ ద్వారా అనితను సంప్రదించి, ఆమె ఇతర పురుషులతో సంబంధాలు పెట్టుకుందని ఆరోపించాడు. అనిత తన క్లాస్‌మేట్ జబ్బర్ లాల్‌తో సన్నిహితంగా ఉందని, వారిద్దరూ వివాహం చేసుకుంటున్నారని రాజేందర్ తెలుసుకున్నప్పుడు అతను జబ్బర్‌ను సంప్రదించి, కానిస్టేబుల్‌పైకి అతన్ని రెచ్చగొట్టాడు. చివరికి, జబ్బర్, రాజేందర్ అనితను వేధించడం ప్రారంభించారు. ఇద్దరి వేదింపులు తాళలేక అనిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, ఆమెను ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మరణించింది. అనిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, వరంగల్ పోలీసులు రాజేందర్, జబ్బర్‌పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ అనర్హత



- విచారణ చేపట్టిన స్పీకర్

**టీ మీడియా ,జనవరి 30, హైదరాబాద్:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణను ప్రారంభించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ పార్టీ నేతలు దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై సభాపతి విచారణ చేపట్టారు. కౌశిక్ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఇతరులు వేసిన అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగుతోంది. సాక్ష్యాలు నమోదు చేసేందుకు పిటిషనర్లకు విచారణకు పిలిచారు. దీనికి బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్? రెడ్డి గైర్హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల దృష్యా హాజరుకాలేనని ఆయన స్పీకర్?కు సమాచారమిచ్చారు. ఫిబ్రవరి 20 తర్వాత వ్యక్తిగతంగా హాజరవుతానని తెలిపారు. ఏలేటి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని సభాపతి ఫిబ్రవరి 18కు సమయం ఇచ్చారు.పిటిషనర్ల వాదనలు విని సాక్ష్యాలను స్పీకర్ నమోదు చేయనున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ ఈ విచారణను చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న 3 అనర్హత పిటిషన్లకు సంబంధించి గతంలోనే సుప్రీంకోర్టు వివరణ కోరింది. వెంటనే విచారణ జరిపి రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని స్పీకర్ ప్రసాద్?కుమార్?ను ఆదేశించిన విషయం తెలిసిందే.

**విచారణకు హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ అనర్హత పిటిషన్?కు సంబంధించి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన విచారణకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. పురపాలక ఎన్నికల హడావుడి ఉన్నప్పటికీ తాను హాజరైనట్లుగా ఆయన తెలిపారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ దానం నాగేందర్?పై అనర్హత వేటు వేయాలని సభాపతిని కోరామన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగాలని విన్నవించామని కౌశిక్ రెడ్డి అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని వారి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందని అన్నారు. ప్రజాప్రతినిధినైన తనపై వీణవంకలో పోలీసులు ప్రవర్తించిన తీరుపై స్పీకర్?కు ఫిర్యాదు చేశానని కౌశిక్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదుపై సభాపతి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధి అయిన తనను పోలీసులు అధికారులు ఇబ్బంది పెట్టారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు.

**సభాపతికి ఇటీవలే నోటీసులు**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు ఇటీవల నోటీసులను చేసింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్‌పై భారతీయ జనతా పార్టీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి కోర్టు ధిక్కరణ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీం తీర్పు అమలు చేయలేదని కొద్ది రోజుల క్రితం పిటిషన్ వేశారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్?కు నోటీసులను జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలోనే ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ విచారణ చేపట్టారు.

**అసలేం జరిగింది?**

పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శాసనసభ్యుల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావు, బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ నుంచి టి.ప్రకాష్ గౌడ్, చేవెళ్ల నుంచి కాలే యాదయ్య, జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ కుమార్, శేరిలింగంపల్లి నుంచి ఆరెకపూడి గాంధీ, గద్వాల నుంచి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పటాన్ చెరు నుంచి జి.మహిపాల్ రెడ్డి ఉన్నారు. ఈ 10 మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు సభాపతికి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పీకర్ సకాలంలో స్పందించి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలని హైకోర్టు స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించింది. ఈ ఉత్తర్వులతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ నాయకులు కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



# మార్చి 3న శ్రీవారి ఆలయం మూసివేత

**టీ మీడియా ,జనవరి 30, తిరుమల :** ఆపదమొక్కుల వాడు కొలువుదీరిన తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఒకరోజు పాటు మూసివేయనున్నారు. మార్చి 3వ తేదీ ఉదయం 9 నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు సుమారు 10.30 గంటల పాటు మూసివేయనున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.చంద్రగహణం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సాయంత్రం 3.20 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుందని, సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. . సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహావచనం అనంతరం రాత్రి 8:30 గంటల నుంచి శ్రీవారి దర్శనం పునః ప్రారంభవుతుందన్నారు .

**ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు**

చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న అష్టదళ పాద పద్మారాధన సేవను, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసిందన్నారు.వీటితో పాటు ఆరోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి దర్శనాలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, దాతలు, ఎన్ఆర్ఐ దర్శనాలను కూడా రద్దు చేశామని తెలిపారు. శ్రీవారి భక్తులు ఈ విషయాలను గమనించి తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించుకోవాల్సిందిగా సూచించారు.

## పీటీ ఉష భర్త శ్రీనివాసన్ కన్నుమూత

**టీ మీడియా ,జనవరి 30, కోజికోడ్:** రాజ్యసభ సభ్యురాలు, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పి.టి. ఉష భర్త వి. శ్రీనివాసన్శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన వయసు 67. కేరళలోని కోజికోడ్ జిల్లా పయ్యోలిలో తన నివాసంలో శ్రీనివాసన్ కుప్పకూలిపోయారు. వెంటనే అతడిని సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, వైద్యులు అతను అప్పటికే మరణించినట్లు ప్రకటించారని కుటుంబ వర్గాలు తెలిపాయి. అర్ధరాత్రి సమయంలో అతనికి అస్వస్థతగా అనిపించిందని, సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లినప్పటికీ, అతను చివరి శ్వాస విడిచారని వారు పేర్కొన్నారు. ఈ ఆకస్మిక మరణం దేశవ్యాప్తంగా క్రీడా, రాజకీయ వర్గాలలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ సంఘటన జరిగిన సమయంలో పిటి ఉష పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యేందుకు న్యూఢిల్లీలో ఉన్నారు. ఆమె తన స్వస్థలానికి తిరిగి వస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉషాతో ఫోన్‌లో మాట్లాడి, ఆమె భర్త మరణం పట్ల తన సంతాపం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీరని నష్టాన్ని భరించే శక్తిని ఉషకు ప్రసాదించాలని ప్రార్థించారు. శ్రీనివాసన్ మలప్పురం జిల్లాలోని పొన్నాని వాసి, చిన్నప్పటి నుంచే క్రీడలతో ఆయనకు బలమైన అనుబంధం ఉండేది. వీరిద్దరూ 1991లో వివాహం చేసుకున్నారు. ఒక మాజీ కబడ్డీ క్రీడాకారుడైన అతను, తర్వాత సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)లో చేరి, అక్కడ అధికారిగా పనిచేశాడు. శ్రీనివాసన్ మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.





## ఢిల్లీలో కూలిన భవనం

**టీ మీడియా ,జనవరి 30, న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని ప్రీత్ విహార్ లో శుక్రవారం ఒక భవనం కూలిపోయింది. సమాచారం అందిన వెంటనే, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకున్నారా? అని తనిఖీ చేస్తున్నారు. ప్రీత్ విహార్‌లోని పాత వాటర్ బోర్డు కార్యాలయం సమీపంలో భవనం కూలిపోయినట్లు అగ్నిమాపక శాఖకు కాల్ వచ్చింది. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది పాత వాటర్ బోర్డు కార్యాలయం పైకప్పు కూలిపోయిందని కనుగొన్నారు.ప్రస్తుతానికి, తీవ్రమైన సమాచారం ఏమీ లేదు. గత సంవత్సరం నవంబర్‌లో న్యూఢిల్లీలో కొత్తగా నిర్మించిన ఒక భవనం కూలిపోవడంతో ముగ్గురు పురుషులు, ఒక మహిళతో సహా నలుగురు గాయపడ్డారు. ఈ ఘటన న్యూఢిల్లీలోని జ్వాలా నగర్, స్ట్రీట్ నంబర్ 6లో జరిగింది. జ్వాలా నగర్‌లోని సంఘటనా స్థలానికి నాలుగు అగ్నిమాపక వాహనాలను పంపారు. ఒక కుటుంబ సభ్యుడు తెలిపిన వివరాల ప్రకారం, ఆ కుటుంబం ఇంటి మూడవ అంతస్తులో ఒక హాలును నిర్మిస్తోంది. దాని ఫలితంగానే కొత్తగా నిర్మించిన కట్టడం పైకప్పు కూలిపోయింది. కూలిపోయిన భవన శిథిలాల కింద నలుగురు చిక్కుకున్నారు. సమాచారం ప్రకారం, నలుగురు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరు ఒకే కుటుంబానికి చెందినవారు కాగా, మరో ఇద్దరు కూలీలుగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## ఉద్యోగిని సన్మానించిన డిసిసి అధ్యక్షులు

### ఉత్తమ ఉద్యోగి అవార్డు

- అవార్డు గ్రహీత పోతగాని రమణ కుమార్

**టీ మీడియా, జనవరి 30, ఖమ్మం :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సంస్థ లిమిటెడ్ హైదరాబాద్ అవార్డు వచ్చిన సందర్భంగా ఖమ్మం విజయ పాలకేంద్రంలో పోతగాని రమణ కుమార్ అభినందించడం జరిగినది. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మరియు ఖమ్మం పట్టణ అధ్యక్షులు దీపక్ చౌదరి, మహిళా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వివిధ అనుబంధ సంఘాలు - ఐ య టి యు సి ఉపాధ్యక్షులు అధ్యక్షులు ఎండి ఫజల్ కాంగ్రెస్ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు లింగాల రవికుమార్ సీనియర్ నాయకులు అభినందనలు తెలిపారు.



# విద్యాసంస్థల్లో ఉచిత శానిటరీ ప్యాడ్స్

- సుప్రీంకోర్టు ఆదేశాలు

**టీ మీడియా,జనవరి30, ఢిల్లీ బ్యూరో :** విద్యాసంస్థల్లో చదువుతున్న బాలికల రుతుక్రమ ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే బాలికలకు ఉచితంగా బయోడిగ్రేడబుల్ శానిటరీ ప్యాడ్స్ అందుబాటులో ఉంచాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బాలికల ఆరోగ్యం, గౌరవం, విద్యా హక్కుల పరిరక్షణకు ఇది తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది.



**బాలికలకు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల**

జస్టిస్ జేబీ. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చింది. "రుతుక్రమ ఆరోగ్య హక్కు అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద వచ్చే జీవన హక్కులో భాగం" అని బెంచ్ వ్యాఖ్యానించింది. బాలికలకు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల వారి చదువు, ఆరోగ్యం, గౌరవం దెబ్బతింటాయని, ఇది సమానత్వ హక్కుకు కూడా విరుద్ధమని న్యాయస్థానం అభిప్రాయపడింది.

**పరిశుభ్రత, భద్రత, గోప్యతకు ప్రాధాన్యం**

పాఠశాలల్లో కేవలం శానిటరీ ప్యాడ్స్ అందించడం మాత్రమే కాకుండా, మౌలిక వసతుల విషయంలో కూడా కోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలలో బాలికలు, బాలురకు విడివిడిగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని తెలిపింది. అదేవిధంగా దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. పరిశుభ్రత, భద్రత, గోప్యతకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రాలకు సూచించింది.

**గుర్తింపును రద్దు చేసే చర్యలు**

ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు కూడా ఈ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ప్రైవేటు విద్యాసంస్థలు ఈ ఆదేశాలను పాటించకపోతే వాటి గుర్తింపును రద్దు చేసే చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. బాలికలకు కనీస సదుపాయాలు కల్పించకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా పరిగణించబడుతుందని తెలిపింది.

**రాష్ట్రాలు విఫలమైతే వాటిని జవాబుదారులుగా నిలబెడతామంటూ!**


ఇక ప్రభుత్వాల బాధ్యతలపై కూడా సుప్రీంకోర్టు గట్టిగా స్పందించింది. టాయిలెట్లు, ఉచిత శానిటరీ ప్యాడ్స్ అందించడంలో రాష్ట్రాలు విఫలమైతే వాటిని జవాబుదారులుగా నిలబెడతామని స్పష్టం చేసింది. అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేసి, పాఠశాల స్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించింది.

**తుది తీర్పు రిజర్వ్**

దేశవ్యాప్తంగా బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మెన్స్ట్రువల్ హైజీన్ పాలసీని అమలు చేయాలంటూ జయా ఠాకూర్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు వెలువడ్డాయి. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు ఈ విధానాన్ని సమగ్రంగా అమలు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ కేసులో తుది తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్‌లో ఉంచింది. మొత్తంగా చూస్తే, బాలికల ఆరోగ్యం, విద్య, గౌరవం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ మార్గదర్శకాలు దేశవ్యాప్తంగా పాఠశాల వ్యవస్థలో కీలక మార్పులకు దారితీసే అవకాశం ఉంది. రుతుక్రమంపై ఉన్న సామాజిక అపోహలను తొలగిస్తూ, బాలికలు నిర్బంధాలు లేకుండా చదువు కొనసాగించే దిశగా ఇది కీలక అడుగుగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు

### -టీటీడీ చైర్మన్



**టీ మీడియా ,జనవరి 30, తిరుమల:** వైసీపీ హయాంలో భక్తుల ప్రాణాలతో ఆటలాడుకున్నారని శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి ఘటనపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశం ఆరోపించారు. లడ్డూల తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడారని తెలిపారు. టీటీడీ ఛైర్మన్, ముఠా మేస్త్రి సహకారం లేకుండా ఇవన్నీ చేయగలరా? అని ప్రశ్నించారు. సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప ఖాతాలోకి రూ. కోట్లు వచ్చాయని, చిన్నప్ప శాతా నుంచి ఎక్కడికి వెళ్లాయో సీబీఐ స్పష్టం చేయాలని కోరారు. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందని ఆరోపించారు.జంతువుల కొవ్వులు లేవని ఎక్కడ నిర్ధారణ కాలేదన్నారు. అనేక అక్రమాలు చేసి రూ. వేల కోట్లు సంపాదించారని ధ్వజమెత్తారు. తనపై కోర్టుకు వెళ్లినా కేసులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పాలు, వెన్న లేకుండా 60 లక్షల కిలోల నెయ్యి ఎలా వచ్చింది? అని ప్రశ్నించారు. ప్రమాదకర రసాయనాలు వాడారని సిట్ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. హిందువుల ప్రాణాలు తీసేందుకే వైసీపీ నేతలు రసాయనాలు వాడారని తెలిపారు. కల్తీ నెయ్యి కలిపిన లడ్డూలు కోట్ల మందికి పంచారని తెలిపారు. కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు.

## జనసంద్రంగా మారిన మేడారం

- వనదేవతలను దర్శించుకుని భక్తుల పారవశ్యం



**టి మీడియా, జనవరి 30,మేడారం :**లో కొలువుదీరిన వనదేవతలను దర్శించుకునేందుకు భక్తజనం లక్షలాదిగా తరలివస్తూనే ఉన్నారు. నిండు జాతరలో తల్లులను చూసి తన్మయత్వం పొందుతున్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పునకు నిలువెత్తు బంగారం సమర్పించి సంతోషంగా మొక్కులు చెల్లించుకుంటున్నారు. శనివారం సమ్మక్క- సారక్క అమ్మవార్లు వన ప్రవేశంతో మేడారం జాతర పరిమాసప్తం కానుంది. సామాన్య భక్తులతో పాటు పలువురు ప్రముఖులు ఆదివాసీల ఇష్టదైవాన్ని నిండు మనసుతో కొలిచారు.కాకతీయులపై కత్తి దూసిన వీరనారీమణులు సమ్మక్క-సారలమ్మ రెండేళ్ల తరువాత వనం వీడి జనం చెంతకు విచ్చేశారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు ఇలా వనదేవతలంతా గద్దెలపైనే కొలువుదీరడంతో భక్తుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అమ్మవార్లను దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. జై సమ్మక్క, జై సారలమ్మ నినాదాలు నిండుజాతరలో మార్మోగాయి జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి నిలువెత్తు బంగారం సమర్పించుకుని మళ్లీ రెండేళ్లకు తిరిగివస్తామంటూ సంతోషంతో తిరుగు పయనమయ్యారు.

### గవర్నర్‌కు ఘనస్వాగతం

మేడారంలో గద్దెలపై వేంచేసిన వనదేవతలను సతీ సమేతంగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రథమ పౌరుడికి పోలీసులు, ఇతర శాఖల అధికారులు ఘనస్వాగతం పలికారు. మంత్రి సీతక్క వనదేవతల విశిష్ఠతను గవర్నర్ దంపతులకు దగ్గరుండి వివరించారు.భక్తులకు పసుపు బొట్టు పెట్టిన సురేఖ : దేవాదాశాఖ మంత్రి కొండా సురేఖ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం లైన్‌లో ఉన్న భక్తులకు పసుపుబొట్టు పెట్టి ఆకర్షణగా నిలిచారు. మేడారానికి వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి లోటు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ మీడియాతో మాట్లాడుతూ వివరించారు.ఆసియాలో అతిపెద్ద గిరిజన జాతరలో ఎలాంటి భద్రతాపరమైన లోపాలు లేకుండా చర్యలు తీసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మేడారంలో మొక్కులు చెల్లించుకున్న డీజీపీ అక్కడ విధుల్లో ఉన్న అధికారులతో కలిసి జన జాతరలో భద్రతా ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. తల్లులను దర్శించుకున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించారు. వనదేవతలను దర్శించుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

ట్రాఫిక్ జామ్‌తో భక్తులకు ఇబ్బందులు : మేడారం తిరుగు ప్రయాణంలో భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మేడారం నుంచి తాడ్వాయి వరకు రాకపోకలు స్తంభించాయి. వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికుల తీవ్ర అవస్థలు పడుతున్నారు.గురువారం నాడు నిండు జాతర ఆవిష్కృతమైంది. తల్లి గద్దెపైకి చేరడంతో ఆధ్యాత్మిక శోభ ఊహించని రీతిలో ఉట్టిపడింది. జంపన్నవాగులో పవిత్ర స్నానాలకు పోటెత్తిన వారు ఒకవైపు అమ్మవార్ల దర్శనం కోసం కిటకిటలాడే క్యూలైన్లలో మరో వైపు ఎటు చూసినా భక్తజనమే కనిపించారు. మేడారం ప్రాంతంలోని అన్ని రోడ్లు జనంతో నిండిపోగా రద్దీ నియంత్రణకు పోలీసుశాఖ ఇతర అధికారులు తీవ్రంగా శ్రమించారు.లక్షలాదిగా భక్తులు తరలిరావటంతో వారందరికీ ఆ తల్లి సమ్మక్క దర్శన సౌకర్యం కల్పించే క్రమంలో అధికారులు ప్రణాళికలు అమలు చేశారు. బుధవారం సుమారు 20 లక్షల మంది రాగా గురువారం ఇంతకు రెండింతల జనం సమ్మక్క దర్శనానికి వచ్చారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో సారలమ్మ గద్దెలపైకి వచ్చే సందర్భంలో కొంతసేపు దర్శనాలు నిలిపివేయటం మినహా ఎక్కడా మరే ఇతరత్రా ఇబ్బంది కలుగలేదు. ఈరోజు ఉదయం నుంచే భక్తులు వేగంగానే అమ్మవార్లను దర్శించుకున్నారు. క్యూలైన్ల నుంచి గద్దెల ప్రాంగణంలోకి చేరాక కేవలం పది నిమిషాల్లోనే చకచకా దర్శనం పూర్తవుతుంది. సాధారణ భక్తులకు క్యూలైన్లలో గంటన్నర సమయం పట్టగా వీఐపీ, వీవీఐపీ భక్తులకు 15 నిమిషాల్లోనే దర్శనం సౌకర్యంగా ఉంది. జాతరలో ప్రధాన ఘట్టమైన సమ్మక్క గద్దె మీదకు రావటంతో ఈరోజు భారీగా రద్దీ పెరిగింది.


## ఇక ప్రారంభోత్సవాలు చేద్దాం

గ్రేటర్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్?, కూకట్?పల్లి జోన్లతో సైబరాబాద్? మహానగరపాలక సంస్థ ఎల్బీనగర్?, మల్కాజిగిరి, ఉప్పల్ జోన్లతో మల్కాజిగిరి మహానగర పాలక సంస్థలు ఏర్పాటవుతుండగా ప్రస్తుత జీహెచ్?ఎంసీలో ఖైరతాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్?, సికింద్రాబాద్?, చార్మినార్, శంషాబాద్? జోన్లు ఉంటాయి. పన్ను, నిర్మాణ అనుమతి రుసుము వసూళ్లు కొత్తగా ఏర్పాటయ్యే గ్రేటర్ సైబరాబాద్? కార్పొరేషన్?కు 60 శాతం మేర తరలిపోనున్నాయని, గ్రేటర్ మల్కాజిగిరి, గ్రేటర్ హైదరాబాద్? పరిధిలో నామమాత్రమని అధికారులు అంచనా వేస్తున్నారు.

### ప్రతి నెలా రూ.120 కోట్ల కిస్తీ

గతంలో జీహెచ్?ఎంసీ వార్షిక ఆదాయం రూ.5 వేల కోట్లు ఉండేది. అందువల్లే బ్యాంకులు జీహెచ్?ఎంసీకి రూ.7 వేల కోట్ల మేర అప్పులు ఇచ్చాయి. అలా ఇప్పటివరకు బల్దియాకు రూ.4,876.76 కోట్ల అప్పుల భారం ఉంది. ప్రతి నెలా సుమారు రూ.120 కోట్ల కిస్తీ బ్యాంకుకు కడుతోంది. విభజనతో జీహెచ్?ఎంసీ ఆదాయం అంచనాలు 30 నుంచి 40 శాతం తగ్గనుంది. ఈ నేపథ్యంలో నెలవారీ కిస్తీలను సమయానికి చెల్లించడం, ఉద్యోగులు జీతాల చెల్లింపు జీహెచ్?ఎంసీకి భారంగా మారనున్నాయి.

## టెట్ 'కీ' విడుదల




**టీ మీడియా ,జనవరి 30, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ జనవరి 30న టీజీ టెట్ ఆన్సర్ కీని విడుదల చేసింది. ఆన్సర్ కీతో పాటు, ప్రశ్నపత్రాలు, అభ్యంతరాల స్వీకరణ విండోను కూడా విడుదల చేశారు. టెట్ పరీక్ష జనవరి 3 నుండి 20, 2026 వరకు నిర్వహించబడింది. అభ్యర్థులు ఫిబ్రవరి 1, 2026 వరకు అభ్యంతరాలను తెలియజేయవచ్చు. టీజీ టెట్ ఆన్సర్ కీని డౌన్‌లోడ్ చేసుకోవడానికి డైరెక్ట్ లింక్ https://tgtet.aptonline.in/tgtet/ResponseSheet ఈ పేజీలో అందుబాటులో ఉంది. ఇందులో పరీక్షలో అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఉంటాయి. టీజీ టెట్ కీ రెండు దశల్లో విడుదల చేయబడుతుంది. తాత్కాలిక, తుది కీ. ప్రారంభంలో, అభ్యర్థుల నుండి అభ్యంతరాలను స్వీకరించడానికి పాఠశాల విద్యా శాఖ తాత్కాలిక జవాబు కీని విడుదల చేస్తుంది. అభ్యర్థుల నుండి స్వీకరించిన అభ్యంతరాలను సమీక్షించిన తర్వాత టీఎస్ టెట్ తుది జవాబు కీ విడుదల చేయబడుతుంది. తుది జవాబు కీ ఆధారంగా ఫలితం ప్రకటించబడుతుంది.

### కరాటే సెల్ఫ్ డిఫెన్స్‌లో...

## శ్రీలోకేష్ మొదటి స్థానం

**టీ మీడియా, జనవరి 30, ఖమ్మం :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ రూరల్ టు గ్లోబల్ 2025-2026 ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి పోటీల్లో జనవరి 30వ ఖమ్మం నగరం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల్లో శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ స్కూల్ మమత రోడ్ విద్యార్థి పోతగాని శ్రీ లోకేష్ మొదటి స్థానం ( గోల్డ్ మెడల్ )సాధించారు అభినందనలు తెలిపిన కరాటే సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ మాస్టర్ రామకృష్ణ మరియు తల్లిదండ్రులు పోతదని రమణ కుమార్ మరియు ఇతరలు అభినందనలు తెలిపారు



